RNI NO. TELTEL/2023/87655

04-12-2025

# దీక్ష ప్రభ

గురువారం

సంపుటి : 03 సంచిక : 222 పేజీలు : 4 | రూ.5

www.deekshaprabhadaily.com

Follow: deekshaprabha

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

### విద్యార్థుల అందోళన కనువిప్పు కావాలి

### సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, దీక్షప్రభ:** మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

## రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

### రైతన్నకు అండగా ఉండడమే మా విధానం

- నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు
- గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం
- విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన లేదు
- వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు
- నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు



**కాకినాడ, దీక్షప్రభ:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను

మిగతా 2లో..



## త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

### ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం

- హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు
- తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం
- ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి
- హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**సిద్దిపేట, దీక్షప్రభ:** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే

మిగతా 2లో..

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



2లో

## మహానగరంగా ఇక హైదరాబాద్

- జిహెచ్ఎంసిలో 27 మున్సిపాలిటీల విలీనం
- మున్సిపల్ రికార్డులను స్వాధీనం
- సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ

2లో

## భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం
- ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్, దీక్షప్రభ:** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి

మిగతా 2లో..

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

దీక్ష ప్రభ
తెలుగు దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

సంప్రదించండి

95500 21491



2లో

## పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

### తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్

### మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత

# శబరిమలై స్వాములకు హారతి ఇచ్చి యాత్రను ప్రారంభించిన సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు



- అయ్యప్ప స్వామి నినాదాలతో భక్తి పరవశం
- దీక్షను సంపూర్ణ భక్తి శ్రద్ధలతో ఆచరించిన అయ్యప్ప స్వాములు



**నందికొట్కూరు దీక్ష ప్రభ** :ఎంతో కఠిన నియమాచరణ, పవిత్రమైన అయ్యప్ప స్వామి మాల ధారణ 41 రోజుల మండల దీక్ష ను సంపూర్ణ భక్తిశ్రద్ధలతో ఆచరించిన అయ్యప్ప స్వాములశబరిమలై యాత్రను సామాజిక కార్యకర్త మరియు సమాజ సేవకులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు శబరిమలై స్వాములకు హారతి ఇచ్చి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గుజ్జులకారీశ్వర్ నాయుడు మాట్లాడుతూ 41 రోజులు దీక్ష అనేది కేవలం నియమం కాదు%ౌ% మనసు, మనస్తత్వం, మన శరీరం శుద్ధమయ్యే పవిత్ర యజ్ఞం. స్వాములు ఇరుముడి ధరించి శబరిమలై బయలుదేరడం మా కుటుంబాలకు శుభం, ఆశీర్వాదం." అని తెలిపారు.ఈ యాత్రకు స్థానిక ప్రజలు, భక్తులు హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు.నందికొట్కూరు నుంచి ప్రారంభమైన ఈ అయ్యప్ప యాత్ర పుణ్యక్షేత్రాలను దాటి శబరిమలై అయ్యప్ప ఆలయానికి చేరనుంది. స్వాములు భక్తిశ్రద్ధలతో సాగిస్తున్న ఈ యాత్రకు స్థానిక ప్రజలు, భక్తులు హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు.



# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

- రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాలతో
- వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ ఆధ్వర్యంలో
- రచ్చబండ -కోటి సంతకాల సేకరణ

**నందికొట్కూరు దీక్ష ప్రభ :** వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగంవర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిమరియు నందికొట్కూరు సమన్వయ కర్త డా"సుధీర్ దారా ఆదేశాలతో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "రచ్చబండ - కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం 25 వ వార్డు లో చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధార్థ అభిమానులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





# అర్బన్‌లో హౌసింగ్ అధికారుల తనిఖీ..

- ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో గృహాలు మార్చి నాటికి పూర్తి చేయాలి..
- అర్బన్ 2.0 కింద మంజూరైన గృహాలు పరిశీలన
- హౌసింగ్ పీడీ హరి గోపాల్

**నందికొట్కూరు దీక్ష ప్రభ :** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో నందికొట్కూరు అర్బన్ లేఅవుట్‌లో బుధవారం హౌసింగ్ పీడీ హరి గోపాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, హౌసింగ్ ఏఈ అరుణ్‌కుమార్ తదితర అధికారులు సందర్శించారు.ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో గృహాలను త్వరగా పూర్తి చేయాలంటూ లబ్ధిదారులతో అధికారులు మాట్లాడారు. మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందిగా సూచించారు.సకాలంలో బిల్లులు విడుదల అవుతున్నాయని తెలిపారు. అర్బన్ 2.0 కింద మంజూరైన గృహాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు అమ్నిటీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



- చేపల ఉత్పత్తిని పెంచడానికి 62 లక్షల చేప పిల్లలు విడుదల
- ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**నందికొట్కూరు దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో శ్రీశైలం బ్యాక్ బెటర్ గోకరాజు కుంట దగ్గరమత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, చేపల ఉత్పత్తిని పెంచడానికి 62 లక్షల చేప పిల్లలను నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మత్సకార సహకార సంఘాలకు చేప పిల్లలను సరఫరా చేసిందన్నారు. దీనివల్ల మండలంలోని చెరువుల్లో చేపల ఉత్పత్తితో పాటు ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు.ఈ చేప పిల్లల విడుదల వల్ల మత్స్యకారుల సహకార సంఘాల్లోని కుటుంబాల జీవనోపాధి మెరుగుపడుతు ఉందన్నారు.మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం అందించేం దుకు, మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, లోకానంద రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి గారు రామ్ రెడ్డి, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి , గంగన్న, జిన్ను రాంరెడ్డి, రవి, చాకలి రామస్వామి, రంగస్వామి, వెంకట్ నాయుడు, వెంకటేశ్వర్లు, మండ్ల మోహన్, , గొల్ల వెంకట్ స్వామి, కె నారాయణ, అశోకు, ప్రభుత్వ మత్స్యశాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# బూత్ వారీగా ఓటు బ్యాంక్ స్థితిపై

- డోర్ టు డోర్ సర్వే..





- ప్రతి టిడిపి కార్యకర్తతో అబ్జర్వర్ జి.నాగ ముని సమావేశం

**నందికొట్కూరు దీక్ష ప్రభ :** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో సోమవారం కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు నందికొట్కూరు వార్డు అబ్జర్వర్‌గా జి.గంజాయి నాగముని ప్రతి టిడిపి కార్యకర్తలతో వార్డులలో బూతు ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేసి వార్డులలో ఆయన డోర్ టు డోర్ సర్వే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు . వార్డులలో ఈ సర్వేలో భాగంగా బుధవారం61,62,55, ఎల్లా గౌడ్, ఆధ్వర్యంలో సాయిబాబాపేట హాజీ నగర్ బూత్‌లలో టీడీపీ స్థానిక నాయకులను కలిసి అక్కడి ఓటు బ్యాంక్ పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రతి వార్డులో పార్టీకి ఉన్న బలం, సమస్యలు, ఓటర్ల అభిరుచులు వంటి అంశాలపై వివరాలు సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా గంజాయి నాగముని మాట్లాడుతూకొన్ని వార్డులలో ఓటింగ్ శాతం తక్కువగా ఉండడానికి కారణాలు వార్డు నాయకులతో తెలుసుకున్నామని తెలిపారు. కొన్ని వార్డులలో టిడిపికి ఓటు శాతం తగ్గకుండా ఉన్నాయని అని అన్నారు. ఇంకారానున్న మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ఓటు బ్యాంకును బలోపేతం చేసే విధానంపై వార్డు ఇంచార్జీలకు, నాయకులకు సూచనలు సలహాలుఇచ్చినట్లు తెలిపారు.

# మా వారసత్వపు భూమి సాగు న్యాయం చేయండి



**నందికొట్కూరు దీక్ష ప్రభ:** మా పొలంలో మేము పంట సాగు చేసుకోవడానికి వెళితే సాగు చేసుకోకుండా స్థానికులు మాపై దౌర్జన్యం చేస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

వివరాల్లోకి వెళితనంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామానికి చెందిన.... పిల్లల ఇస్మాయిల్, కుమారులు రహంతుల్లా, కలీముల్లా, మరియు కుటుంబ సభ్యులు పారుమంచాల గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్లు 275-160,278-3 లోని కొంత పొలం రోడ్డుకు పోగా ఎకరాల 60 సెంట్లు మా భూమిలో పంట సాగు చేసుకునేందుకు వెళితే నాయకులు దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని మీడియా ఎదుట ఆవేదన చెందారు. కాబట్టి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.లేని పక్షాన మా పొలం మాకు దక్కకుండా చేస్తే మా కుటుంబ సభ్యులంతా కలెక్టర్ మరియు ఎస్పీ దృష్టికి మా సమస్యను తీసుకవెళ్లి జూపాడు బంగ్లా ఎమ్మార్వో కార్యాలయం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటాం. మాకుఆత్మహత్యే శరణ్యం అని దుఃఖించారు.

